క్లుప్తంగా

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలో వారం రోజులుగా విద్యుత్ సమస్యలతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. మూడు ట్రాన్స్‌ఫార్మర్‌లు పెట్టినా.. వెంటనే పాడైపోయాయి. దీనిపై అస్తవ్యస్తంగా విద్యుత్ సరఫరా అనే శీర్షికతో శుక్రవారం సాక్షిలో వార్త ప్ర చురితమైంది. దీంతో సంబంధిత అధికారులు స్పందించారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రం ఏఈ మహేందర్ స్వయంగా వచ్చి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్‌కు లీకేజీ ఉంటే ప్లాస్టిక్‌టెపు అతికిస్తే ఎలాంటి ప్రమాదం రాదని ఏఈ చెప్పడం గమనార్హం.

యాజమాన్య పద్ధతులపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

శివ్వంపేట(నర్సాపూర్): కంది పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు తునికి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో శుక్రవారం అవగాహన కల్పించారు. కంది పంటలో ఆకుచుట్టు పురుగు సోకినట్లయితే వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందులను వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ప్రతాప్‌రెడ్డి, రవికుమార్, ఏఓ లావణ్య, ఈఏఓ సుభాష్, తదితరులు ఉన్నారు.

క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం

చిన్నశంకరంపేట(మెదక్): స్మారక క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఎస్‌ఐ నారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కామారం తండా యూత్ ఆధ్వర్యంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ పాపయ్యగారి సంగారెడ్డి స్మారక జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయగా, ఎస్‌ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాపోటీల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో యువకులు ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వర్ణలత, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి, మోహన్‌నాయక్, స్వామినాయక్, రవిచంద్, యూత్ ఆర్గనైజర్స్ నరేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ అభివృద్ధి కోసం పోరాటం చేస్తాం: మల్లేశం

మెదక్ కలెక్టరేట్: మెదక్ అభివృద్ధి కోసం నిరంతర పోరాటం చే స్తామని సీపీఎం ఏరియా కార్యదర్శి మల్లేశం తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ భవన్‌లో జరుగుతున్న సీపీఎం మెదక్ ఏరియా మహాసభ శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా నూతనంగా సీపీఎం మెదక్ ఏరియా కార్యదర్శిగా మల్లేశం, కమిటీ సభ్యులుగా పద్మిని, దేవయ్య, లచ్చాగౌడ్, బాల నర్సయ్య, యశోద, నాగమణి, అజయ్ ఎన్నికయ్యారు.

ప్రణాళికతో చదవాలి

చిన్నశంకరంపేట(మెదక్): ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని చిన్నశంకరంపేట ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదవాలని కోరారు.

చెరువు వద్ద ఏర్పాట్లు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట ఊరి చెరువులో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో చెరువు వద్ద భూమిని చదును చేయించారు. బతుకమ్మ ఉత్సవాలకు ఇబ్బంది లేకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి, కంచన్‌పల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం అధికారులు డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌడిపల్లిలో ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ ఖమర్‌సుల్తాన్ అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు గ్రామంలో తిరిగి నీటితొట్లలో నీరు నిల్వలేకుండా చూడాలని గ్రామస్తులకు తెలిపారు. కంచన్‌పల్లిలో ఏఎన్‌ఎం సుశీల ఆశవర్కర్ వినియోగంలో లేని నీటితొట్లను శుభ్రం చేసుకోవాలని సూచించారు.

జగజ్జననీ నమోస్తుతే..



చేగుంట(తూప్రాన్): మహంకాళి ఆలయంలో బ్రహ్మచారిణి అవతారంలో అమ్మవారు



రేగోడ్(మెదక్): గాయత్రీదేవి అమ్మవారికి పూజలు చేస్తున్న ఎస్‌ఐ పోచయ్య తదితరులు



చిన్నశంకరంపేట(మెదక్): కొర్విపల్లిలో గాయత్రి దేవిగా దుర్గామాత



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్ బంగారమ్మ ఆలయంలో పూజలు

జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రతిష్ఠించిన అమ్మవార్లకు శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చన నిర్వహించారు. రెండోరోజు ఆలయాల్లో అమ్మవారిని బ్రహ్మచారిణి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలను చేశారు.



పెద్దశంకరంపేటలో సామూహిక కుంకుమర్చనలో మహిళలు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో అమ్మవారి సన్నిధిలో లలితా సహస్రనామ పారాయణం



శివ్వంపేట(నర్సాపూర్): గోమారం బాలా త్రిపుర సుందరిదేవిగా దుర్గమాత



కౌడిపల్లి(నర్సాపూర్): అమ్మవారి పూజల్లో భక్తులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): గౌతాపూర్‌లో..

తపస్ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలిగా రేఖ



చేగుంట(తూప్రాన్): తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా బాలశెట్టి రేఖను ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లం లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం చేగుంటలో తపస్ సంఘం సమావేశం నిర్వహించి మండల కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న రేఖను జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల బాధ్యులు రావుల వెంకటేశ్, అమరేశ్వరి, సుమతి ఉన్నారు.

పరిహారం ఇప్పించండి



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

నర్సాపూర్: తమ భూములకు మార్కెట్ విలువకు అనుగుణంగా పరిహారం ఇప్పించాలని రైతులు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డిని కోరారు. ట్రిపుల్ ఆర్ కోసం భూములు కోల్పోతున్న రైతులతో శుక్రవారం పట్టణంలోని రైతు వేదికలో పాల్గొన్న మూసాపేట, నాగులపల్లి, రెడ్డిపల్లి, చిన్నచింతకుంట గ్రామాల రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. రోడ్డు కోసం భూములు కోల్పోతున్న రైతులు తమ భూమి తీసుకుంటున్న మేరకు రికార్డుల్లో సరి చూసుకోవాలని ఆర్డీఓ కోరారు. అనంతరం ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ.. తమ గ్రామాల పరిధిలో భూములకు మార్కెట్‌లో ఉన్న ధరలకు అనుగుణంగా తమకు పరిహారం ఇప్పించాలని తెలిపారు.

పింఛన్ల పంపిణీకి కృషి

● ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్: మున్సిపాలిటీలోని ఆయా రకాల పింఛన్ల లబ్ధిదారులకు వార్డుల వారీగా పింఛన్ల డబ్బు పంపిణీ చేయించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌తో కలిసి పోస్ట్ ఆఫీసు వద్దకు వెళ్లి పింఛన్‌దారులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీసు వద్ద పింఛన్ కోసం రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని పలువురు పింఛనుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే పోస్టల్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. మున్సిపాలిటీలోని 15వార్డుల్లో ఉన్న వార్డు ఆఫీసర్ల ద్వారా వార్డుల వారీగా పింఛన్లు పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం ఆమె పట్టణంలోని ఎనిమిదో వార్డులో కొనసాగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే పూర్తి చేయాలని సర్వే చేస్తున్న అధికారులకు సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

పట్టణంలోని ఎనిమిదవ వార్డులోని అంగన్‌వార్డు కేంద్రాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి పరిశీలించారు. చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ టీచర్‌కు ఎమ్మెల్యే సూచించారు. ఆమె వెంట చైర్మన్ అశోక్‌గౌడ్, కౌన్సిలర్లు రాంచందర్, రుక్కమ్మ, బీఆర్ఎస్ నాయకులు శేఖర్, సత్యంగౌడ్, ప్రసాద్, షేక్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

జగదాంబ, సేవాలాల్‌కు ఎమ్మెల్యే పూజలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని సామ్లా తండాలోని శ్రీజగదాంబ అమ్మవారికి, సేవాలాల్ మహారాజ్‌కు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపించారు. ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన తండా మహిళలు ఆమెకు గిరిజన సంప్రదాయ దుస్తులు వేసి, నృత్యాలు చేయించారు. అనంతరం ఆమె జగదాంబ, సేవాలాల్ దీక్ష తీసుకున్న స్వాములు, దీక్ష విరమణ కోసం మహారాష్ట్రలోని పౌరా వెళ్తున్న సందర్భంగా వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయుఃఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, యూత్ నాయకులు రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, నాయకులు దుర్గారెడ్డి, కోలా భిక్షపతి, శంకర్‌నాయక్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

విరాళం అందజేత

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని చల్మెడ గ్రామ శివారులో ఉన్న మల్లన్న ఆలయం వద్ద కమాన్ నిర్మాణానికి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పంజా విజయకుమార్ శుక్రవారం రూ. లక్షా 16 వేల విరాళం అందజేశారు. మధ్యలో నిలిచిపోయిన అంతర్‌జిల్లా రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీఇచ్చారు. అంతకుముందు గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేశం, మధు, ఆకుల బాలయ్య, బెస్త నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే సిబ్బందికి సహకరించండి

ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి



నర్సాపూర్ రూరల్: గొల్లపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి

నర్సాపూర్ రూరల్: డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే చేస్తున్న సిబ్బందికి అందరూ సహకరించి, వివరాలు తెలపాలని నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపికైన మండలంలోని గొల్లపల్లిలో కొనసాగుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే పనుల పరిశీలించారు. డిజిటల్ కార్డు రేషన్ సరుకులతో పాటు అనారోగ్యాలకు గురైనప్పుడు ఆస్పత్రుల్లో చికిత్స కోసం పని చేస్తుందన్నారు. సర్వేకు వచ్చే సమయంలో ప్రతీ కుటుంబం అందుబాటులో ఉండి వారు అడిగిన వివరాలను చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మధులత, ఎంపీఓ శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన డిజిటల్ సర్వే

చిన్నశంకరంపేట(మెదక్): రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన కుటుంబ నిర్ధారణ డిజిటల్ సర్వే మండలంలోని కామారం గ్రామంలో రెండో రోజు కొనసాగింది. శుక్రవారం కామారం గ్రామంలో తహసీల్దార్ మన్నన్, ఎంపీడీఓ దామోదర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. గ్రామంలో 146 కుటుంబాలుండగా, 90 శాతం కుటుంబాల వివరాలు నమోదు చేశామని తహసీల్దార్ మన్నన్ తెలిపారు.

సర్వర్ డౌన్‌తో అవస్థలు

అల్లాదుర్గం(మెదక్): బ్యాంకులో సర్వర్ డౌన్‌తో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. బతుకమ్మ, దసరా పండుగ పూట బ్యాంకు నుంచి డబ్బులు తీసుకోవడానికి వినియోగదారులు వస్తే.. నాలుగు రోజులుగా బ్యాంకులో సర్వర్ డౌన్ అయింది. దీంతో డబ్బుల కోసం పింఛన్‌దారులు, వినియోగదారులు పడిగాపులు కాస్తున్నారు. ఈ సంఘటన అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చోటు చేసుకుంది. ఈ విషయం సీబీఐ బ్యాంకు ఆర్ఎంకు ఫిర్యాదు చేస్తే సరైన సమాధానం చెప్పకుండా బ్రాంచీ మేనేజర్‌నే అడగాలని ఫోన్ పెట్టేశారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బ్యాంకులో గడిపెద్దాపూర్, ముస్లాపూర్, రెండు తండాలకు చెందిన పింఛన్లు తీసుకుంటారు. వృద్ధులు, దివ్యాంగులు రోజూ బ్యాంక్‌కు వచ్చి గంటల తరబడి అక్కడే ఉంటూ తీవ్ర అవస్థలు పడుతున్నారు.



బ్యాంకు వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు

బస్సులో 10 తులాల బంగారు ఆభరణాల చోరీ

శివ్వంపేట(నర్సాపూర్): ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మహిళా బ్యాగులో నుంచి 10 తులాల బంగారు నగలు చోరీ చేసిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన ఓ మహిళ నర్సాపూర్‌లో గజ్వేల్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎక్కి దొంతిలో దిగింది. బస్సు రద్దీగా ఉండగా బాధిత మహిళ చంటి బిడ్డతో పాటు బ్యాగులతో నిల్చుని ఉండగా, సీటులో కూర్చున్న గుర్తు తెలియని మహిళ బ్యాగులు పట్టుకుంటున్నానని అడగడంతో హ్యాండ్ బ్యాగుతో పాటు మరో బ్యాగు ఇచ్చింది. ఉసిరికపల్లి వద్ద బ్యాగులు ఇచ్చేసి, గుర్తుతెలియని మహిళ దిగిపోయింది. తర్వాత బాధితురాలు దొంతి వద్ద బస్సు దిగి ఇంటికి వెళ్లిన అనంతరం హ్యాండ్ బ్యాగులో చూసేసరికి అందులోని 10 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేవు. బంగారు ఆభరణాలు బస్సులో గుర్తుతెలియని మహిళ చోరీ చేసిందని గుర్తించి, ఆమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): బతుకమ్మఆడుతున్న మహిళలు

బతుకమ్మ బతుకమ్మ.. ఉయ్యాలో

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బతుకమ్మ పండుగ సంబరాల్లో శుక్రవారం మహిళలు ఉత్సాహంగా పాల్గొన్ని ఆడి, పాడారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



కౌడిపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ముదిరాజ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ సుభాశ్‌రెడ్డి

● ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): పట్టణంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన నిధుల నుంచి మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి రూ. పది లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల సంఘం ప్రతినిధులు కలిసికట్టుగా పనులు చేసుకోవాలని సూచించారు. తాను సాధ్యమైనంతమేర సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్సీ పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుల సంఘం ప్రతినిధులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **సన్మానం**

నర్సాపూర్: నర్సాపూర్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంబీబీఎస్‌లో ఫ్రీ సీటు పొందడంతో ముస్లిం పెద్దలు వారిని శుక్రవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణానికి చెందిన విద్యార్థులు సుమయా రుమానం ఖాన్, మహ్మద్ అమీర్ వుద్దీన్ వేర్వేరు మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. దీంతో వారిని మత పెద్దలు సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మౌలానా మసియోద్దీన్, జమైతులా ఉలేమా ప్రతినిధి ఆఫీస్ కుత్బుద్దీన్, ముఫ్తి నిసార్ అహ్మద్, మౌలానా అజీమొద్దీన్, మహ్మద్ అష్రఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్‌లో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని రహీంగూడకు చెందిన జూల లింగం డీఎస్సీ ఎస్జీటీ విభాగంలో జిల్లా టాపర్‌గా నిలిచాడు. దీంతో శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అతడిని అధికారులు, నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విఠల్ మాట్లాడుతూ.. లింగం సాధించిన ఘనత హర్షించదగ్గ విషయమన్నారు. పట్టుదలతో చేస్తే ఏదైనా సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వినోదరెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర, ఎంపీడీఓ ఆనంద్, నాయకులు సుభాష్‌రెడ్డి, నారాయణరెడ్డి, పండరి, దుర్గాచలం, సుధాకర్, విఠల్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **స్థల పరిశీలన**

తూప్రాన్: డివిజన్ కేంద్రంలో ఆరు పడకల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు కోసం ఆర్డీఓ జయచంద్రరెడ్డి శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణానికి గతంలో డబుల్ బెడ్రూం ఇళ్ల సమీపంలో సర్వే నంబర్ 325లో కేటాయించిన స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహిజొద్దీన్, తూప్రాన్ ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రభుదాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో కలిసి ఆర్డీఓ పరిశీలించారు. త్వరలో నిర్మాణం పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

◆ **రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి**

నిజాంపేట(మెదక్): కామారెడ్డిలో నిర్వహించే భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

◆ **పరిశ్రమ నిర్లక్ష్యం..**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పాలాట గ్రామ పరిధిలో రహదారి వెంట హరితహారం చెట్లున్నాయి. ఓ విత్తన పరిశ్రమలో యజమాన్యం తమ పరిధిలోని భారీ వృక్షాలను నరికివేయించడంతో అట్టి వృక్షాలు రోడ్డు పక్కన ఉన్న హరితహారం చెట్లపై పడ్డాయి. దీంతో హరితహారం చెట్లు ధ్వంసమయ్యాయి. నిర్లక్ష్యం వహించిన విత్తన పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

◆ **టీపీసీసీ అధ్యక్షుడికి ఘన స్వాగతం**

తూప్రాన్: మండలంలోని అల్లాపూర్ టోల్‌ప్లాజా వద్ద 44వ జాతీయ రహదారిపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం స్వాగతం పలికారు. మహేశ్ కుమార్‌గౌడ్ సొంతజిల్లా నిజామాబాద్‌కు వెళ్తున్న క్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో టోల్‌ప్లాజా వద్దకు చేరుకొని భారీ గజామాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కృష్ణ, రవీందర్‌గుప్తా, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

◆ **బీజేపీ సభ్యత్వాన్ని వేగవంతం చేయాలి**

చిన్నశంకరంపేట(మెదక్): బీజేపీ సభ్యత్వాన్ని వేగవంతం చేయాలని బీజేపీ సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జి మురళీధర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ ఇన్‌చార్జి రామ్ మోహన్‌గౌడ్, మండల నాయకులు దశరథం, రాజు తదితరులు పాల్గొన్నారు.

◆ **టెలికాం బోర్డు సభ్యుడిగా సురేశ్**



నర్సాపూర్: మున్సిపాలిటీ కౌన్సిలర్, బీజేపీ నాయకుడు సురేశ్ ఉమ్మడి మెదక్ జిల్లా టెలికాం బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీఎస్‌ఎన్‌ఎల్ బోర్డు సభ్యుడిగా నియమించిన మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఇతర నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.